పత్రికా ప్రకటన కాకినాడ ,02-12-2020.

జిల్లాలో కోవిడ్ వ్యాక్సిన్ పంపిణీ పర్యవేక్షణకు జిల్లాస్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసామని జిల్లా కలెక్టర్ మురళీధర్ రెడ్డి తెలిపారు.

బుధవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్ డి.మురళీధర్ రెడ్డి జిల్లాలో కోవిడ్-19 వ్యాక్సిన్ పంపిణీ, కరోనా పై 50 రోజుల విస్తృత ప్రచార, అవగాహన కార్యక్రమాలలో చేపట్టాల్సిన చర్యలపై సబ్ కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు,ఆర్డీవోలు, వైద్య అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కోవిడ్-19 వ్యాక్సిన్ పంపిణీ కి సంబంధించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో ప్రత్యేక టాస్కోఫ్ర్స్ కమిటీ ని ఏర్పాటు చేసామని, ఈ కమిటీకి కలెక్టర్ చైర్మన్ గాను, డిఐఓ కన్వీనర్ గాను వ్యవహరిస్తారని అని ఆయన తెలిపారు. అదేవిధంగా మండల స్థాయిలో కూడా కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వ్యాక్సిన్ మొదట ఎవరికి ఇవ్వాలనే దానిపై ప్రజలలో చాలా అపోహలు ఉన్నాయని , దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇక నుంచి ప్రతి సోమవారం జిల్లాస్థాయి టాస్కోఫ్ర్స్ కమిటీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వ్యాక్సిన్ స్టోరేజ్ కు అవసరమైన కోల్డ్ స్టోరేజ్ లు ఇతర అన్ని సదుపాయాలు సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. వ్యాక్సిన్ పంపిణీపై జిల్లా, మండల స్థాయిలో పూర్తి పర్యవేక్షణ ఉంటుందన్నారు.కరోనా వైరస్ కి సంబంధించి చలికాలం దృష్టిలో ఉంచుకుని డిసెంబర్ 1 నుంచి జనవరి 19 వరకు 50 రోజులు ప్రత్యేక విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందన్నారు, ప్రధానంగా 3 విషయాలు (మాస్కులు ధరించడం, చేతులు శుభ్రం చేసుకోవడం, భౌతిక దూరం పాటించడం) పై మండల, గ్రామ స్థాయిలో విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు అమలయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రాజమహేంద్రవరం, అమరాపురం, రంపచోడవరం సబ్ కలెక్టర్ లు అనుపమ అంజలి, హిమాన్స్ కౌశిక్, ప్రవీణ్ ఆదిత్య, చింతూరు ఐటీడీఏ పీవో ఎ.వెంకటరమణ, కాకినాడ మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా వైద్యాధికారి డా.గౌరీశ్వర రావు,డి సి హెచ్ ఎస్ డా.రమేష్ కిషోర్ ,జడ్పీ సీఈఓ ఎన్ వి వి.సత్యనారాయణ, డి పి ఓ విక్టర్ అన్ని డివిజన్ల ఆర్డీవోలు, తదితరులు పాల్గొన్నారు.

(సమాచార శాఖ జారీ)